మార్నింగ్ కాఫీ విత్ హాట్ న్యూస్‌తో...! మీ
# డ్రీమ్ టైమ్స్
తెలుగు దిన పత్రిక
గురువారం 12-03-2026
పేజీలు: 8 వెల: రూ.2/-
సంపుటి:5 సంచిక 142
Published from Kurnool circulated all over Andhra Pradesh and Telangana All District

విలేకరులు కావలెను



తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా డ్రీమ్ టైమ్స్ దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్ గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిలో ఉత్సాహవంతులైన యువతి ,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును

8500066609

## అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

- రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం
- 300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్
- సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్



వాషింగ్టన్ మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం

-మిగతా 3 లో

## అమెరికా ఆర్థిక సంస్థలపై దాడులు చేస్తాం

- ఇకపై అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడులు చేస్తాం
- ప్రజలు ఈ సంస్తలు, బ్యాంకులకు దూరంగా ఉండాలి
- అమెరికా యుద్ధంపై ఇరాన్ హెచ్చరిక



టెహ్రాన్,మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.
: ఇరాన్– ఇజ్రాయెల్, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమై 12వ రోజుకు చేరుకుంది. ఇదే సమయంలో యుద్ధాన్ని మరింత తీవ్రం చేసేందుకు సిద్ధమని ఇరాన్ ప్రకటించింది. ఇకపై అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ సెంట్రల్ ఆపరేషనల్

-మిగతా 3 లో



## లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

- మూజువాణి ఓటుతో తిరస్కరించిన సభ
- రెండ్రోజుల పాటు సభలో సుదర్ఘంగా చర్చ
- విపక్షాల తీరుపై మండిపడ్డ అమిత్ షా
- స్పీకర్‌ను అవమానించడం తగదని కాంగ్రెస్‌కు హితవు
- ఓటింగ్ అనంతరం సభ నేటికి వాయిదా

న్యూఢిల్లీ,
లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో బుధవారంనాడు వీగిపోయింది. విపక్ష ఎంపీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని తొలి దఫా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, రెండో దఫా బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చను ప్యానల్ స్పీకర్ జగదంబిక పాల్ చేపట్టారు. రాహుల్ గాంధీ, అమిత్‌షా, రవిశంకర్ ప్రసాద్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా... మూజువాణి ఓటుతో ప్రతిపక్షాల తీర్మానం వీగిపోయింది. ఆ వెంటనే లోక్‌సభను ప్యానెల్ స్పీకర్ గురువారంనాటికి వాయిదా వేశారు. స్పీకర్ సభలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని

-మిగతా 3 లో

## సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

### 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు

- క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు
- ఉగాదికి 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు
- రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు
- సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.
సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అధికారులు–ప్రజాప్రతినిధుల కార్యక్రమాలపై సీఎం కార్యాచరణ ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం.

-మిగతా 3 లో





## తిరుమలపై అనకొండలను పంపిస్తున్న జగన్

- ఆదిశేషుడి ముందు అనకొండలు ఏమీ చేయలేవు
- ఆనాడే పరకామణి చోరీ కేసును ఎందుకు తొక్కిపెట్టారు
- కమీషన్లు తీసుకోలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తారా
- మాజీ టిటిడి ఛైర్మన్ భూమనకు భానుప్రకాశ్ సవాల్

తిరుపతి, మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.
తాడేపల్లి ఆదేశాలతో తిరుమలపై అసత్య ప్రచారాలకు పాల్పడతున్నారని, తిరుమలను లక్ష్యంగా చేసుకుని వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిలో ఉన్న జగన్.. ఏడుకొండలపైకి అనకొండలను పంపిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని అనకొండలు వచ్చినా ఆదిశేషుడి ముందు తోక ఆడించలేరని మండిపడ్డారు. 11 నెలల క్రితం జరిగిన ఘటనను నిన్న జరిగినట్లుగా కరుణాకర్ రెడ్డి నానా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. పరకామణిలో చోరీకి యత్నించినప్పుడు పెంచలయ్య అనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని మేం జైలుకు పంపాం. గతంలో రవికుమార్ దొరికితే మీరేం చేశారు? వాటాలు పంచుకుంది మీరు కాదా? విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ ద్వారా

-మిగతా 4 లో



## ఐపిఎల్ 2026 షెడ్యూల్ విడుదల

### 28న బెంగళూరు, హైదరాబాద్ మధ్య తొలిపోరు

ముంబయి:
ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్ 2026 షెడ్యూల్ విడుదలైంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బిసిసిఐ) బుధవారం 2026 ఐపిఎల్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఈ నెల 28 నుంచి టోర్నీ ప్రారంభం కానుంది. ప్రారంభ వేడుకల అనంతరం జరిగే తొలి మ్యాచ్‌లో.. గత ఏడాది విజేత బెంగళూరు(ఆర్సీబీ) జట్టు, హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) జట్టు తలపడనున్నాయి. 29న ముంబయి-కోల్‌కతా జట్ల మధ్య రెండో మ్యాచ్, మూడో మ్యాచ్ రాజస్థాన్, చెన్నై మధ్య ఈ నెల 30న జరగనున్నాయి. తొలి మ్యాచ్ జరిగే బెంగళూరు చిన్నస్వామి స్టేడియానికి సంబంధించి క్లియరెన్స్ సర్టిఫికెట్ రావాల్సి ఉంది. ఈ నెల 13న దీనిపై నిర్ణయం వెలువడుతుంది. సానుకూల నిర్ణయం వస్తేనే ఇక్కడ మ్యాచులు జరుగుతాయి. లేకుంటే ఓపెనింగ్ మ్యాచ్ సహా ఇతర మ్యాచులన్నీ మరో వేదికకు మారతాయి. గత ఏడాది ఆర్సీబీ విజయోత్సవ వేడుకల సందర్భంగా

-మిగతా 3 లో

## ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

- 15న సాయంత్రం ప్రత్యక్ష ప్రసారం

లాస్
ప్రపంచ సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అతి పెద్ద వేడుక 'ఆస్కార్స్ 2026' 98వ అకాడమీ అవార్డ్స్‌కు సర్వం సిద్ధమైంది. 2025లో విడుదలైన ఉత్తమ చిత్రాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందించేందుకు లాస్ ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అగశ్రేణి హాలీవుడ్ తారలు, ప్రతిభావంతులైన దర్శకులు, నిర్మాతలు ఒకే వేదికపై సందడి చేయనున్నారు. ఈ ఏడాది ఆస్కార్ వేదికపై భారతీయ నటి ప్రియాంక చోప్రా కూడా ప్రెజెంటర్‌గా వ్యవహరించనున్నారు. రాబర్ట్ డౌనీ జూనియర్, అన్నే హాత్‌వే, గ్వినేత్ పాలిట్రు, పాల్ మెస్కల్ వంటి ప్రముఖ స్టార్స్‌తో కలసి ఆమె వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు.98వ అకాడమీ అవార్డ్స్ ఈనెల 15న ఆదివారం అమెరికా కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు లాస్ ఏంజెల్స్‌లోని ప్రఖ్యాత డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరగనున్నాయి. కాల వ్యత్యాసం కారణంగా భారతదేశంలో

-మిగతా 3 లో



## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

- రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం
- సీఎం రేవంత్ తదితరుల హాజరు



హైదరాబాద్ మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.
తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,

-మిగతా 3 లో

## ఆంధ్రను అప్పులకుప్ప చేశారు

- ఆదాయం తగ్గింది...అప్పులు పెరిగాయి
- పెట్టుబడుల పేరుతో మభ్య పెడుతున్నారు
- అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పిన కాగ్
- మీడియా సమావేశంలో బాబు పాలనపై జగన్ విమర్శలు

అమరావతి,మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.
చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి రాబడులు తగ్గాయని వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ఆదాయం తగ్గింది.. అప్పులు పెరిగాయన్నారు. తాను చెప్పిన విషయాలనే కాగ్ రిపోర్టు చెప్పింది అని అన్నారు. 2023–2024లో ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.2,36,486 కోట్లు అని తెలిపారు. 2023–2024లో రాబడులు రూ.1,70,767 కోట్లు, చంద్రబాబు వచ్చాక తొలి ఏడాది ఖర్చు రూ.2,49,906 కోట్లు అని, రాబడులు రూ.1,68,024 కోట్లు మాత్రమేనన్నారు.వైసిపి మీద తప్పుడు ప్రచారాలు చేస్తూ మరోవైపు ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్నారని, చేస్తున్న అప్పుల్ని బయటకు రానీయకుండా దాచేసే ప్రయత్నం చేస్తున్నారు అని చెప్పారు



-మిగతా 4 లో

## పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

### కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని

- గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
- విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు



తిరువనంతపురం, మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.
ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్

-మిగతా 3 లో

# రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్


## లోక్‌సభ స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం..



**న్యూఢిల్లీ మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.**
లోక్‌సభలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షాలు స్పీకర్ ఓంబిర్లాపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. బుధవారం సాయంత్రం జరిగిన మూజువాణి ఓటింగ్‌తో అవిశ్వాసం వీగిపోయింది. ఓటింగ్ అనంతరం సభను గురువారానికి వాయిదావేశారు. స్పీకర్ ఓంబిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ గత నెలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం ఆయనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.దీనిపై మంగళవారం, బుధవారం చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో తీర్మానం వీగిపోయింది. తీర్మానానికి కావాల్సిన సభ్యుల సంఖ్యా బలం లేకపోవడంతో తీర్మానం వీగిపోయింది. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శలు చేశారు. 'సభలో ప్రతిపక్ష నేత మాట్లాడటాన్ని ఎవరు డిసైడ్ చేస్తారు. స్పీకరా.. కాదు. మీరే నిర్ణయించుకోవాలి. కానీ, మీకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు జర్మనీ, ఇంగ్లండ్‌లలో ఉంటారు. 16వ లోక్‌సభలో రాహుల్ గాంధీ హాజరుశాతం 52. సగటున 80 శాతం. 17వ లోక్‌సభలో ఆయన హాజరు శాతం 51. సగటున 66 శాతం. 18వ లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీలు మొత్తం 157.55 గంటలు మాట్లాడారు. అందులో రాహుల్ గాంధీ ఎన్నిగంటలు మాట్లాడారు.ఆయనను ఎవరు ఆపారు..? లోక్‌సభను తక్కువ చేసేందుకు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు. రాహుల్ చర్యలు సరైనవి కావు. కాంగ్రెస్ పార్టీలో ఎందరో సీనియర్లు ఉన్నారు. ఈ విషయంలో రాహుల్ గాంధీకి మార్గనిర్దేశకత్వం చేయండి. శశి థరూర్ వంటి వారు ఆయనకు సలహాలివ్వాలి. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకురావడం మామూలు విషయం కాదు. ఇది సరైంది కాదు. స్పీకర్ ఏ ఒక్క పార్టీకి చెందిన వ్యక్తి కాదు. సభను నిష్పాక్షికంగా నడిపే వ్యక్తి" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

# గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలపై దాడి చేస్తాం.


## అమెరికా, ఇజ్రాయెల్‌కు ఇరాన్ హెచ్చరిక




**న్యూఢిల్లీ మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.**
ఇరాన్– ఇజ్రాయెల్, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమై 12వ రోజుకు చేరుకుంది. ఇదే సమయంలో యుద్ధాన్ని మరింత తీవ్రం చేసేందుకు సిద్ధమని ఇరాన్ ప్రకటించింది. ఇకపై అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ సెంట్రల్ ఆపరేషనల్ కమాండ్ ఖాటమ్ అల్ అన్బియా ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ సంస్తలు, బ్యాంకులకు దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. తాజాగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఒక కీలక బ్యాంకుపై ఇజ్రాయెల్ అర్ధరాత్రి దాడి చేసింది. ఈ ఘటనలో చాలా మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై తాము కూడా ఇలాగే అమెరికా, ఇజ్రాయెల్‌లకు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడి చేస్తామని, అక్కడి ప్రజలు ఆ ప్రదేశాలకు దూరంగా ఉండాలని ఇరాన్ హెచ్చరించింది. ఇజ్రాయెల్ తమ బ్యాంకులపై దాడి చేయడం ద్వారా తాము కూడా అలాంటి సంస్థలపై దాడులు చేసేందుకు తగిన కారణాన్ని ఇచ్చిందని ఇరాన్ తెలిపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ సహా గల్ఫ్ కంట్రీస్‌లోని అమెరికాకు చెందిన సంస్థలపై దాడులు చేసేందుకు ఇరాన్ సిద్ధమవుతోంది. ఈ దాడులకు సంబంధించి అమెరికన్ సంస్థల టార్గెట్ లిస్టును ఇరాన్ ప్రకటించింది.ఇందులో ప్రముఖ అమెరికన్ టెక్ కంపెనీలు, ఇన్‌ఫ్రా కంపెనీలున్నాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, పాలంటిర్, నివిడియా, ఒరాకిల్ వంటి సంస్థలున్నాయి. ఈ సంస్థలు గల్ఫ్ కంట్రీస్‌లో, ఇజ్రాయెల్‌లలో పలు ఆఫీసుల నుంచి తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ప్రస్తుతానికి ఇరాన్, ఇజ్రాయెల్ ఒకరిపై ఒకరు చమురు సంస్థలు, ఆర్థిక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసుకుంటున్నాయి. యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి నుంచి చమురు రవాణా నిలిచిపోవడంతో ఇండియా, చైనా వంటి పలు ఆసియా దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.


# అమ్మా.. నేను తిరిగి వస్తానో లేదో తెలియదు'..

## యూఏఈ రెస్క్యూ మిషన్ ముందు తల్లితో యువ పైలట్



**చండీగఢ్ మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.**
అమెరికా– ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో యువ మహిళా పైలట్ రెస్క్యూ మిషన్‌లో కీలక పాత్ర పోషించింది. యూఏఈలో చిక్కుకున్న 169 మంది భారతీయులను సురక్షితంగా దేశానికి తీసుకువచ్చింది. ఈ రెస్క్యూ మిషన్‌కు ముందు తాను తిరిగి వస్తానో లేదోనని తన తల్లితో ఆమె అన్నది హర్యానాలోని ఫరీదాబాద్‌కు చెందిన 23 ఏళ్ల దీపిక అధానా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లో పైలట్. మార్చి 6న ఉదయం 10:15 గంటల సమయంలో రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా యూఏఈలోని రాస్ అల్ ఖైమాకు వెళ్లాలని అకస్మాత్తుగా ఆమెకు ఆదేశాలు వచ్చాయి. వాస్తవానికి ఆమె సహోద్యోగి ఆ విధులు చేపట్టాల్సి ఉన్నది. ఆ పైలట్ అందుబాటులో లేకపోవడంతో టేకాఫ్‌కు కేవలం రెండు గంటల ముందు ఆ బాధ్యత చేపట్టాలని దీపికకు ఆదేశాలు అందాయి. విమాన సిబ్బందికి తగిన సూచనలు చేయడంతో పాటు భద్రతకు భరోసా ఇచ్చారు.కాగా, రెస్క్యూ మిషన్‌కు ముందు పైలట్ దీపిక తన తల్లితో మాట్లాడింది. 'అమ్మా.. నేను తిరిగి వస్తానో లేదో తెలియదు. బై బై' అని చెప్పింది. కెప్టెన్ జస్వీందర్ కౌర్, పైలట్ దీపికాతో సహా మరో నలుగురితో కూడిన పూర్తి మహిళా సిబ్బందితో ఆ విమానం టేకాఫ్ అయ్యింది. మార్చి 6న మధ్యాహ్నం 2:00 గంటలకు యూఏఈలోని రాస్ అల్ ఖైమా ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్ ఇండియా విమానం ల్యాండ్ అయింది. విమాన సిబ్బందికి అక్కడ అసాధారణ వాతావరణం కనిపించింది. మరోవైపు గంట తర్వాత 169 మంది భారతీయ ప్రయాణికులు విమానం ఎక్కారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఢిల్లీకి బయలుదేరింది. అయితే యుద్ధ పరిస్థితి నేపథ్యంలో టేకాఫ్ సమయంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)తో సంబంధాలు క్లుప్తంగా తెగిపోయాయి. దీంతో ఆ విమాన సిబ్బంది కొంత ఆందోళన చెందారు.అయితే ఆ తర్వాత నెట్‌వర్క్ సాధారణ పరిస్థితికి వచ్చింది. సాయంత్రానికి ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆ విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. యూఏఈలో చిక్కుకున్న తమను సురక్షితంగా భారత్‌కు తీసుకువచ్చినందుకు ప్రయాణికులు ఆ విమాన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. యువ పైలట్ దీపిక కూడా క్షేమంగా తిరిగి రావడంతో ఆమె కుటుంబం ఊరట చెందింది.

# హోర్ముజ్ జలసంధి వద్ద 16 ఇరాన్ నౌకలు ధ్వంసం



**వాషింగ్టన్ మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.**
పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల మధ్య కీలక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధి సమీపంలో ఇరాన్ మైనింగ్ కార్యకలాపాలు జరుపుతోందన్న నివేదికల నేపథ్యంలో అమెరికా సైన్యం మంగళవారం 16 ఇరాన్ నౌకలను ధ్వంసం చేసినట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని అమెరికా సైన్యానికి చెందిన యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో చేసిన పోస్టులో వెల్లడించింది. హోర్ముజ్ జలసంధి సమీపంలో 16 మైన్ లేయింగ్ నౌకలను సహా పలు ఇరానియన్ నావికా నౌకలను అమెరికా దళాలు లక్ష్యంగా చేసుకుని ధ్వంసం చేశాయని పేర్కొంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజ్‌ను కూడా విడుదల చేసింది.అంతకుముందు రోజు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, అమెరికా దళాలు ఇప్పటికే 10 ఇరాన్ మైనింగ్ నౌకలను ధ్వంసం చేశాయని తెలిపారు. హోర్ముజ్ జలసంధిని లక్ష్యంగా చేసుకునే ఎలాంటి చర్యలైనా తీసుకుంటే ఇరాన్ తీవ్రమైన సైనిక పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని టెహ్రాన్‌కు హెచ్చరించారు. ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు ఐదవ వంతు ఈ హోర్ముజ్ జలసంధి గుండా వెళుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడం ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

# ఎల్పీజీ కొరతపై భయాందోళన వద్దు..

## అనవసరంగా బుకింగ్ చేయవద్దు: కేంద్రం



**న్యూఢిల్లీ మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.**
దేశంలో ఎల్పీజీ సిలిండర్ల కొరతపై ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. దీంతో గ్యాస్ బుకింగ్‌లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఎల్పీజీ సిలిండర్ల కొరతపై ఎలాంటి భయాందోళనలు వద్దని తెలిపింది. అనవసరంగా గ్యాస్ సిలిండర్లను బుకింగ్ చేయవద్దని సూచించింది. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కారణంగా చమురుతోపాటు ఎల్పీజీ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో ఎల్పీజీ సిలిండర్ల కొరతతో పాటు రేట్లు పెరుగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ముందు జాగ్రత్త కోసం గ్యాస్ సిలిండర్లు బుక్ చేస్తున్నారు.కాగా, కేంద్ర ప్రభుత్వం బుధవారం దీనిపై స్పందించింది. దేశంలో తగినంత ఎల్పీజీ నిల్వలు ఉన్నాయని తెలిపింది. ప్రస్తుతం దేశంలో రోజుకు దాదాపు 55 లక్షల బ్యారెళ్ల ముడి చమురు అందుబాటులో ఉన్నదని మీడియా సమావేశంలో ప్రభుత్వ అధికారి వివరించారు. మరోవైపు ఈ కాలంలో సాధారణంగా హోర్ముజ్ జలసంధి ద్వారా వచ్చే దానికంటే ఎక్కువగా చమురు, ఎల్పీజీ నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం దేశంలోని డిమాండ్‌ను తీర్చడానికి తగినంత సేకరణ కూడా జరుగుతున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో దయచేసి అనవసరమైన ఎల్పీజీ బుకింగ్‌లను నివారించాలని ప్రజలను కోరింది.


# ముందు మీరు అంతం కాకుండా చూసుకోండి..

## ట్రంప్‌నకు ఇరాన్ ఘాటు హెచ్చరిక



**టెహ్రాన్,మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.**
అగ్రరాజ్యం అమెరికాపై ఇరాన్ ధిక్కార స్వరం మరింత పెంచింది. ఇరాన్ కొత్త సుప్రీం మొజ్తబా ఖమేనీ ప్రశాంతంగా జీవిస్తారన్న నమ్మకం తనకు లేదని, తన నియామకం పట్ల ఆయన సంతోషంగా లేరని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. 'మీ వట్టి బెదిరింపులకు ఇరాన్ భయపడదు. మీ కన్నా గొప్ప నేతలే ఇరాన్ దేశాన్ని ఏమీ చేయలేక పోయారు.ముందు మీరు అంతం కాకుండా జాగ్రత్త పడండి' అంటూ ఇరాన్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజాని హెచ్చరించారు. కాగా, ఇరాన్ తాజా హెచ్చరికలతో ఇరాన్ నుంచి ట్రంప్ ప్రాణాలకు ముప్పు ఉందన్న విషయం మరోసారి ప్రచారంలోకి వచ్చింది. ఇరాన్.. ట్రంప్‌ను హత్య చేయడానికి లక్ష్యంగా చేసుకుందని, అతని ప్రాణానికి ముప్పు ఉందని, ఇప్పటికే పలు బృందాలు ఆ పనిపై దేశంలో సంచరిస్తున్నాయని ఆ దేశ జాతీయ భద్రతా అధికారులు ట్రంప్ యంత్రాంగాన్ని హెచ్చరించారు.

# లొంగిపోయిన 108మంది మావోయిస్టులు



**రాయ్‌పూర్, మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.**
108మంది మావోయిస్టులు లొంగిపోయారని ఛత్తీస్‌గఢ్ అధికారులు బుధవారం తెలిపారు. వారిపై రూ.3.95కోట్ల రివార్డు ఉందని అన్నారు. దంతెవాడ నుండి 30మంది, సుక్మా నుండి 18మంది, బస్తర్ నుండి 16మంది, నారాయణపూర్ నుండి నలుగురు మరియు కాంకెర్లో నుండి ముగ్గురు లొంగిపోయారని, వీరంతా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన వారని భద్రతాదళాలు తెలిపాయి. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమాండర్లు ఉన్నారని, ఒక్కొక్కరిపై ఎనిమిది లక్షల వరకు రివార్డు ఉందని పేర్కొన్నాయి. వారి ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించాయి.

## అమెరికా ఆర్థిక సంస్థలపై దాడులు చేస్తాం

(మొదటి తరువాయి)

కమాండ్ ఖాటమ్ అల్ అన్బియా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ సంస్థలు, బ్యాంకులకు దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. తాజాగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఒక కీలక బ్యాంకుపై ఇజ్రాయెల్ అర్ధరాత్రి దాడి చేసింది. ఈ ఘటనలో చాలా మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై తాము కూడా ఇలాగే అమెరికా, ఇజ్రాయెల్‌లకు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడి చేస్తామని, అక్కడి ప్రజలు ఆ ప్రదేశాలకు దూరంగా ఉండాలని ఇరాన్ హెచ్చరించింది. ఇజ్రాయెల్ తమ బ్యాంకులపై దాడి చేయడం ద్వారా తాము కూడా అలాంటి సంస్థలపై దాడులు చేసేందుకు తగిన కారణాన్ని ఇచ్చిందని ఇరాన్ తెలిపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ సహా గల్ఫ్ కంట్రీస్‌లోని అమెరికాకు చెందిన సంస్థలపై దాడులు చేసేందుకు ఇరాన్
సిద్ధమవుతోంది. ఈ దాడులకు సంబంధించి అమెరికన్ సంస్థల టా÷-గ్గం÷ట్ లిస్టును ఇరాన్ ప్రకటించింది. ఇందులో ప్రముఖ అమెరికన్ టెక్ కంపెనీలు, ఇన్‌ఫ్రా కంపెనీలున్నాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, పాలంటిర్, నివిడియా, ఒరాకిల్ వంటి సంస్థలున్నాయి. ఈ సంస్థలు గల్ఫ్ కంట్రీస్‌లో, ఇజ్రాయెల్‌లలో పలు ఆఫీసుల నుంచి తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ప్రస్తుతానికి ఇరాన్, ఇజ్రాయెల్ ఒకరిపై ఒకరు చమురు సంస్థలు, ఆర్థిక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసుకుంటున్నాయి. యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి నుంచి చమురు రవాణా నిలిచిపోవడంతో ఇండియా, చైనా వంటి పలు ఆసియా దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

## ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్‌చిట్

(మొదటి తరువాయి)

సుప్రీంకోర్టు సూచనల ప్రకారం మార్చి 12వ తేదీలోపు వీరిద్దరి విషయంలో స్పీకర్ నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉండగా.. ఒకరోజు ముందే.. స్పీకర్ కడియం, దానం నాగేందర్ పై దాఖలైన రెండు పిటిషన్లను డిస్మిస్ శారు.

**దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు..**

స్పీకర్ తీర్పు తర్వాత దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని.. వ్యక్తిగత నిర్ణయంతోనే కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశానని దానం నాగేందర్ పేర్కొన్నారు. తన ఫండమెంటల్ రైట్‌ను కాలరాసే హక్కు ఎవరికీ లేదని.. ఆరు నెలలుగా క్షోభను అనుభవించానన్నారు. స్పీకర్‌ని కూడా ఆరు నెలలుగా ఇబ్బంది పెడుతూ వచ్చారని.. దానం పేర్కొన్నారు.
ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించిన కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు పిటిషన్ వేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కారు గుర్తుతో పోటీచేసిన కడియం శ్రీహరి..కాంగ్రెస్‌లో చేరడాన్ని ప్రశ్నిస్తూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేవీ వివేకానంద గౌడ్ అనర్హత పిటిషన్ ఫైల్ చేశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషనపై సుప్రీంకోర్టులో రేపు విచారణ జరుగనుంది. దాంతో.. అంతకంటే ముందే స్పీకర్ తన తీర్పును వెల్లడించారు.

## లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

(మొదటి తరువాయి)

ఆరోపిస్తూ విపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి బుధవారం వరకు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్షాలు చేసిన విమర్శలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. స్పీకర్ అంకితభావాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రతిపక్షాలు నిబంధనలు ఉల్లంఘిస్తేనే స్పీకర్ రంగంలోకి దిగారు. పార్లమెంటు నిబంధనలు నెహ్రూ హయాంలోనే రూపొందించారు. కాంగ్రెస్ రూపొందించిన నిబంధనలపై చర్చకు సిద్ధం. పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరిస్తారు. లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్‌దే తుది నిర్ణయం. భారత ప్రజాస్వామ్యాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. స్పీకర్ ఉద్దేశాలను ఎవరూ తప్పు పట్టాల్సిన అవసరంలేదని అమిత్ షా అన్నారు. స్పీకర్ విధేయతను అనుమానించడం దురదృష్టకరం. స్పీకర్ స్థానం దిశగా ప్రతిపక్షసభ్యులు పేపర్లు విసిరారు. అందరూ లోక్‌సభ నిబంధనలు పాటించాలి. సభలో ఎలా మాట్లాడాలో థరూర్ నేర్పించాలి. కాంగ్రెస్ నేతలకు థరూర్ ఎందుకు హిత బోధ చేయరని అన్నారు. కాంగ్రెస్ నిబంధనలు పార్లమెంటును నడపజాలవు. తప్పులు సరిదిద్దుకొనేందుకు ప్రతిపక్షాలకు అవకాశం వచ్చిందని అమిత్ షా అన్నారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒక స్పీకర్ పై ఇలాంటి తీర్మానం రావడం దురదృష్టకరమని, ఇది పార్లమెంటరీ సంప్రదాయాలను కించపరచడమే అని ఆయన పేర్కొన్నారు. స్పీకర్ స్థానాన్ని రాజకీయ కోణంలో చూడటం తగదని అమిత్ షా స్పష్టం చేశారు. 'స్పీకర్ పదవికి రాజకీయాలతో సంబంధం లేదు. సభలో ఆయన అందరివాడు, అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే స్పీకర్ ఎంపిక జరిగింది. అటువంటి వ్యక్తి నిబద్ధతను, నిష్పక్షపాత వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం లేదు' అని ఆయన వ్యాఖ్యానించారు. సభా నిబంధనలను కాంగ్రెస్ పార్టీ పదే పదే ఉల్లంఘిస్తోందని అమిత్ షా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం సభలో అమలవుతోన్న నిబంధనలు నెహ్రూ కాలంలో రూపొందబడ్డాయి, వాటిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సభా మర్యాదలను కాపాడటంతో ప్రతిపక్షాలు విఫలమవుతున్నాయి, నిబంధనలను పాటించకుండా స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

## ఐపిఎల్ 2026 షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించిన సంగతి తెలిసిందే. అందుకే ఈ స్టేడియంలో మళ్లీ మ్యాచుల నిర్వహణకు ప్రభుత్వం అనుమతి రావాల్సి ఉంది. ఈ సీజన్‌కు సంబంధించి ప్రస్తుతానికి ఏప్రిల్ 12 వరకు జరిగే మ్యాచుల షెడ్యూల్ మాత్రమే విడుదలైంది. ఈ ఏడాది పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో మ్యాచుల నిర్వహణ విషయంలో భద్రతాపరమైన సమస్యల కారణంగా బిసిసిఐ వేదికలను పూర్తిగా ఖరారు చేయలేదు.

## ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

(మొదటి తరువాయి)

ఈ వేడుకలను మార్చి 16 సోమవారం వేకువ ఝామున 4:30 గంటల నుంచి వీక్షించవచ్చు. తారల తళుకులతో రెడ్ కార్పెట్ ఈవెంట్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత అవార్డుల ప్రదానోత్సవం మొదలవుతుంది. ప్రముఖ హాస్యనటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత కోనన్ ఓబ్రియన్ వరుసగా రెండో ఏడాది కూడా ఈ వేడుకలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ ప్రేక్షకులు ఆస్కార్స్ వేడుకలను డిజిటల్, టెలివిజన్ ప్లాట్‌ఫామ్‌లలో వీక్షించవచ్చు. స్టార్ మూవీస్‌లో ఉదయం 4:30 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఉదయం చూడలేని వారి కోసం అదే రోజు రాత్రి ఈ వేడుకను పునః ప్రసారం చేయనున్నారు. అలాగే జియో హాట్‌స్టార్ యాప్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

# అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

(మొదటి తరువాయి)

అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని
తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్-అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా


(మొదటి తరువాయి)

తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోదీ అన్నారు.
ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

(మొదటి తరువాయి)


నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్లామని సీఎం తెలిపారు. ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ ఛార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగ దారులకు



బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ ఛార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వారా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టా÷-గ్గం÷ట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకువచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంటప్రెన్యూర్‌లు తయారయ్యారని తెలిపారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదామని.. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. సమర్థ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని.. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు గడిచిన రెండు నెలల్లో పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నో సబ్ మె÷-జ్గం÷న్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలన్నారు.
ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని సీఎం అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్‌ను ముందుకు తీసుకువచ్చేలా ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ.14 వేల కోట్ల విద్యుత్ సబ్సీడీలు భారం తగ్గుతుందన్నారు. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తామని... 30 ఏళ్ల క్రితం తానే శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్ట్‌ను 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యం క్రమంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. పిటిషన్ కల్చర్‌ను తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలని... అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని తెలిపారు. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, మంత్రులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## నీళ్లు నమిలారు!




పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాసం మలివిడత బడ్జెట్ సమావేశాల్లో చర్చ జరుగుతోంది. సంఖ్యా బలంగా తీర్మానం నెగ్గే అవకాశం లేకున్నా విపక్షాలు మాత్రం చర్చలో నైతిక విజయం సాధించాయి. స్పీకర్ ఏకపక్ష వైఖరిపై సంధించిన ప్రశ్నలు ప్రజాస్వామ్య విలువల్ని నిలబెట్టాయి. అధికార పక్షాన్ని ఆత్మరక్షణలో పడేశాయి. అంతేకాదు, సభాపతి వ్యవస్థలో ఉండాల్సిన పారదర్శకతను సైతం గుర్తుచేశాయి. రాజ్యాంగం ప్రకారం స్పీకర్ పదవి 'నిష్పక్షపాత న్యాయమూర్తి' వంటిది. ఒకసారి ఆ పీఠం అధిష్టించాక సభాపతికి పార్టీ రంగు ఉండకూడదు. సభ్యులందరినీ సమానంగా చూడాలి, గౌరవించాలి. అధికారపక్షమే కాదు, మైనార్టీలో ఉన్నవారి హక్కులకూ రక్షణగా నిలబడాలి. కానీ, ఆ పదవి ఒక వ్యక్తికో లేదంటే పార్టీకో కొమ్ముకాసే వేదికగా మారితే అది రాజ్యాంగస్ఫూర్తికి తీవ్ర విఘాతం. స్పీకర్ వ్యవహరిస్తున్న తీరు అచ్చం బీజేపీకి ఏజెంట్‌లాగే ఉందన్నది ప్రతిపక్షాల ఆరోపణ. భిన్నాభిప్రాయాలకు అవకాశ మివ్వక పోవడం, ప్రశ్నలను అణగదొక్క డటం, మాట్లాడుతుంటే మైక్ కట్ చేయడం, సభనుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసే చర్యలే తప్ప వేరేకాదు. స్పీకర్ వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నారంటూ నూట పద్దెనిమిది మంది విపక్షాల ఎంపీలు తొలివిడత బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయనపై అవిశ్వాస తీర్మాన నోటీసు అందజేశారు. మంగళవారం జరిగిన చర్చలో ఓం బిర్లా తీరుపై ప్రతిపక్షాలు చర్చను తీవ్రతరం చేయగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్‌రిజిజు ఎదురుదాడి మొదలుపెట్టారు. ఇది అసహేతుకం. బాధ్యతల్లో ఉన్నవారు సభ్యులు వేసే ప్రశ్నలను ఓపిగ్గా వినాలి. వాటికి జవాబు చెప్పాలి. అది ప్రజాస్వామ్యం. కానీ, ఇక్కడ మాత్రం స్పీకర్ నిష్పక్షపాతంగానే ఉన్నారని, ప్రతిపక్షాలే సభను అడ్డుకుంటున్నాయని ఆయన వాదించారు. స్పీకర్ నిజంగా చర్చ సవ్యంగా జరిగేలా చూస్తే సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాలి.కానీ, ఎన్డీయే సభ్యులు విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నా వారించలేదు. పైగా ప్రశ్నించేవారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. గత సమావేశాల్లో రికార్డు స్థాయిలో నూట నలభై ఆరు మంది ఎంపీలను ఒకేసారి సస్పెండ్ చేశారు. భారత పార్లమెంట్ చరిత్రలోనే ఇదొక మాయని మచ్చ. ఇదంతా సభలో విపక్షం లేని ఏకపక్షపాలనకు దారితీ యడమే. చర్చ సందర్భంగా విపక్షాలు లేవనెత్తిన మూడు అంశాలు అధికార పక్షాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. ప్రజా సమస్యలు, అధికార పార్టీ వ్యహరిస్తున్న తీరుపై లీడర్ ఆఫ్ అపోజిషన్ (రాహుల్‌గాంధీ)కి మాట్లాడే అవకాశం ఎందుకివ్వలేదని విపక్షాలు నిలదీశాయి. మైక్ కట్‌చేయడం పట్ల అభ్యంతరం చెప్పాయి. అయితే దీనిపై ప్రభుత్వం చెప్పిన సమాధానం వింటే ఎవరికైనా నవ్వురాక మానదు.'సాంకేతిక' కారణాల వల్ల మైక్ ఆగిపోయిందట! తప్ప స్పీకర్ కట్ చేయలేదట. ఇంతకన్నా హాస్యాస్పదం మరొకటి ఉండదేమో! మరి గత ఐదేళ్లుగా డిప్యూటీ స్పీకర్ పదవిని ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించగా ట్రెజరీ బెంచీలు జవాబు చెప్పలేక నీళ్లు నమిలాయి. ఎందుకంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 93 ప్రకారం స్పీకర్ ఎంపిక జరుగుతుంది. సంప్రదాయంగా డిప్యూటీ స్పీకర్ కూడా ఎంపికవ్వాలి. కానీ, ఇక్కడ ఓం బిర్లా ఏకఛత్రాధిపత్యానికి ఇది అవకాశంగా మారింది. ఇది రాజ్యాంగ వ్యవస్థను అసంపూర్ణంగా ఉంచడమే కాదు, ఉల్లంఘించడం కూడా! మరో అంశం. ప్రశ్నించే గొంతులను సభ బయటకు పంపడం క్రమశిక్షణగా అనుకుంటే, అది పార్లమెంటా లేదంటే బీజేపీ కార్యాలయం అనుకోవాలా? దీనికి కూడా సమాధానం కరువైంది.ఏ చట్టమైనా చేసేటప్పుడు చర్చ జరిగేలా చూడటం, సభ్యులకు ఉన్న అనుమానాలు తొలగించడం సభాపతి బాధ్యత. ఈ ఐదేళ్లుగా చూస్తే ఎక్కువ బిల్లులు ఎటువంటి ముందస్తు చర్చలు లేకుండా నిమిషాల్లోనే ఆమోదం పొందాయి. ఇది పార్లమెంటరీ కమిటీల వ్యవస్థను నిర్వీర్యం చేయడమే. మాట మాట్లాడితే సభను సజావుగా జరగనివ్వాలనే అంశమే ఎక్కువగా అధికారపక్షం నుంచి వినిపించింది. స్పీకర్ స్థానంలో ఉన్నవారు అందరి స్వరాలను వినిపించేలా చూడాలి. ఎప్పుడైతే సభలో ఒకే రకమైన మాట వినపడాలని కోరుకుంటారో అక్కడ చర్చకు తావుండదు, నియంతృత్వమే రాజ్యమేలుతుంది. పార్లమెంట్ అనేది కేవలం బిల్లులు పాస్ చేసే యంత్రం కాదు, ప్రజా ఆకాంక్షల ప్రతిబింబం. ఓటింగ్ ఫలితం ఓం బిర్లాకు అనుకూలంగా ఉండొచ్చు, కానీ సభలో విపక్షాలు లేవనెత్తిన ప్రశ్నల ముందు సర్కార్ తలవంచక తప్పలేదు. మెజార్టీ ఉందన్న అహంకారం రాజ్యాంగం ముందు చెల్లదని అవిశ్వాసం స్పష్టం చేసింది. సంఖ్యాబలం గెలిచినా, రాజ్యాంగ స్ఫూర్తిని గెలిపించడమే నిజమైన ప్రజాస్వామ్యం. ఇప్పటికైనా స్పీకర్ వ్యవస్థ కోల్పోయిన తన వైభవాన్ని, నిష్పక్షపాతాన్ని తిరిగిపొందాలి. అదే భారత పార్లమెంటుకు గౌరవం.

# ఆంధ్రను అప్పులకుప్ప చేశారు

(మొదటి తరువాయి)

. 2024-25లో చేసిన బడ్జెట్ అప్పులు రూ.60,485 కోట్లని వీళ్ల ప్రభుత్వం చెబుతోందని, కాని కాగ్ మాత్రం ఆ ఏడాదిలో చేసిన అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పింది అని వైఎస్.జగన్ అన్నారు. చంద్రబాబు హయాంలో రెవిన్యూ లోటు రూ.60,285కోట్లు అని అన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గింది, ఖర్చులు పెరిగాయని విమర్శించారు.

సిఎం చంద్రబాబు వచ్చాక రెవిన్యూ లోటు 56 శాతం పెరిగిందన్నారు. రాబడులు తగ్గాయని, ద్రవ్య లోటు 30 శాతం పెరిగిందని తెలిపారు. కోవిడ్ ఉన్నా.. ఆదాయాలు తగ్గినా తాము హామీలు నెరవేర్చామని కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారిందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పులు అమాంతం పెంచారని ధ్వజమెత్తారు. నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత వరకు అప్పు తీసుకోవచ్చో కేంద్ర ప్రభుత్వం విధించే ఆ పరిమితి నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందని చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోచిపెట్టడమే సరిపోతుందని ఎద్దేవా చేశారు. మట్టిని, ఇసుక, భూములు, లిక్కర్ దేన్ని వదలడం లేదు అని ఆరోపించారు. అన్నింట్లో దోపిడీయేనన్నారు. ప్రభుత్వానికి ఆదాయానికి ఎలా వస్తుంది, ప్రజలకు సంక్షేమం ఎలా అందుతుంది, వీళ్ల దోపిడికి వైజాగ్‌లో జరిగిన భూదోపిడీయే నిదర్శనం అని అన్నారు. ఓవైపు తమపై తప్పుడు ప్రచారాలు చేస్తారని మండిపడ్డారు. అప్పులు చేస్తారు ? ఆ అప్పులు బయట పడకుండా దాచేసే ప్రయత్నం చేస్తారు అని నిప్పులుచెరిగారు. కాగ్ రిపోర్టులో అప్పులు రూ.81,082.51 కోట్లు, కానీ అసెంబ్లీలో రూ.60,485.40 కోట్లు ఉందన్నారు. సుమారు రూ.20 వేల కోట్లు వ్యత్యాసం ఉంది అని అన్నారు. 16 రోజుల అసెంబ్లీ సమావేశాలతో ప్రజలు ఒరిగింది సున్నా అని విమర్శించారు. 2024-25లోనే పరిమితికి మించి రూ.17,953 కోట్లు అధికంగా




అప్పులు తీసుకువచ్చారని? ఇక 2025-26 ఏడాదిలో పరిస్థితి ఇంతకన్నా కూడా ఘోరంగా ఉంది అని చెప్పారు. ఈ రెండేళ్లలో చంద్రబాబు తెచ్చిన మొత్తం అప్పులు రూ.3.2 లక్షల కోట్లు అని అన్నారు. తమ హయాంలో చేసిన అప్పుల్లో 96 శాతం అప్పులు ఈ రెండేళ్లలోనే చేశారు అని తెలిపారు. తమ ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు కేవలం రూ.3.31 లక్షల కోట్లు మాత్రమేనన్నారు. ఎవరు జాగ్రత్తగా ఆర్థిక వ్యవస్థను నిర్వహించారు, ఎవరు ఆర్థిక వ్యవస్థను డ్యామేజ్ చేశారన్నది కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. రాష్టానికి రావాల్సిన ఆదాయాలు రావడంలేదు అని చెప్పారు. విచ్చలవిడిగా జరుగుతున్న అవినీతి, దోపిడీ కారణంగా రాష్టానికి ఆదాయాలు రావడం లేదు అని అన్నారు. వనరులన్నింటినీ కూడా దోచేసి సొంత జేబులు నింపుకుంటున్నారు అని దుమ్మెత్తిపోశారు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, లెటరైట్, గ్రానైట్, లిక్కర్, భూములు, అధిక రేట్లకు పీపీఏలు దేన్నీ వదిలిపెట్టడంలేదు అని చెప్పారు. దోపిడీ జరిగితే, ప్రభుత్వానికి ఆదాయాలు ఎలా వస్తాయి ? సంక్షేమం, అభివఅద్ధి ఎలా నడుస్తుంది ? అని ప్రశ్నించారు. విశాఖపట్నంలో అత్యంత విలువైన భూములను కారుచవకగా కట్టబెడుతూ దోపిడీకి పాల్పడుతున్నారు అని ఆరోపించారు. రూ.5 వేల కోట్ల విలువ చేసే 54 ఎకరాల ప్రభుత్వ భూములను చంద్రబాబు బంధువు కబ్జాచేస్తున్నారు అని జగన్ ఆరోపించారు. ప్రొ÷-లకెయిన్‌లతో లెవల్ చేసి, ప్రభుత్వం పెట్టిన బోర్డులను పీకేసి ఆక్రమించు కుంటున్నారు అని అన్నారు. ఇంత బహిరంగంగా ఒక ముఖ్యమంత్రి, ఆయన బంధువు, లోక్‌సభ ఎంపీ కలిసి ప్రజల ఆస్తులను దోచేస్తున్నారు అని చెప్పారు. ప్రభుత్వంతోపాటు వ్యవస్థలన్నీ చోద్యం చూస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల ఆస్తులను రాబందుల్లా కొల్లగొడుతున్నారు అని ధ్వజమెత్తారు. ఆర్‌బీఐ అడ్వాన్స్‌లమీద ఆధారపడకుండా, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో,మినిమం బ్యాలెన్స్ నగదు నిల్వ ఉండే రోజులు పడిపోయాయన్నారు. ఏ కష్టాలు లేనప్పటికీ 2024-25లో నగదు నిల్వలున్న సమయం కేవలం 8 రోజులకు పడిపోయిందన్నారు. 365 రోజుల్లో 357 రోజులు మినిమం బ్యాలెన్స్ కూడా ట్రెజరీల్లో లేవు అని చెప్పారు.

# తిరుమలపై అనకొండలను పంపిస్తున్న జగన్

(మొదటి తరువాయి)

రవికుమార్ విజువల్స్‌ను మాయం చేసింది మీరు కాదా? శ్రీవారి హుండీలో కానుకలు పడకుండా వైకాపా కుట్ర చేస్తోంది' అని భానుప్రకాష్‌రెడ్డి అన్నారు. తిరుమల పరకామణి చోరీ కేసుపై

ఆనాడే ఎందుకు చర్యలు తీసుకోలేదని నాటి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, హుండీ కానుకలపై కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు. పరకామణిలో 2025 జనవరిలో జరిగిన చోరీ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిని అప్పుడే అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, బంగారం రికవరీ కూడా చేశారని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ రోజు సాక్షి పత్రికలోనూ ఈ వార్త ప్రచురితమైందని తెలిపారు. అయితే ఇప్పుడు దాన్ని కొత్తగా జరిగినట్టు పెద్ద అక్షరాల్లో వార్తలు రాయడం వెనక తిరుమల హుండీకి కానుకలు రాకుండా చేసే కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. 2023, జూన్ 13న భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు శివశంకర్ అనే విజిలెన్స్ అధికారి.. భక్తుల నుంచి దొంగతనం చేసిన దొంగను ఆలయంలో పట్టుకున్నారని తెలిపారు. ఆ దొంగ నుంచి శివశంకర్ డబ్బులు కొట్టేశారని భాను ప్రకాశ్ రెడ్డి




ఆరోపించారు. అతన్ని ప్యారెంట్ డిపార్ట్‌మెంట్‌కు పంపి కరుణాకర్ రెడ్డి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రవికుమార్ ఇష్యూలో సాక్ష్యాలను తారుమారు చేయడంలో శివశంకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. హుండీలో దొంగతనం చేసిన రవికుమార్‌తో చెట్టుకింద పంచాయితీ చేసి భాగాలు పంచుకున్నారని వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో అవినీతి జరగలేదని తడిబట్టలతో తాను కాణిపాకంలో ప్రమాణం చేస్తానని.. కమీషన్లు తీసుకోలేదని ప్రమాణం చేస్తావా? అని భూమన కరుణాకర్‌రెడ్డికి సవాల్ విసిరారు. తన పార్టీకి తాను ఏమిటో తెలుసన్నారు. నెయ్యి కొరత ఉందని తిరుమలను టార్గెట్ చేసి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారు ప్రింట్ చేసిన భగవద్గీత ముందు మాటలో 'మాట తప్పని.. మడమ తిప్పని' అని రాసుకున్నారని.. కానీ కంటెంట్ లేని లక్షల పుస్తకాలు గోదాముల్లో పడి ఉన్నాయని సెటైర్ విసిరారు. టీటీడీపై చేసే రాజకీయ ఆరోపణలకు టీటీడీ ఈవో సమాధానం చెప్పాల్సిన పని లేదన్నారు. టీటీడీకి ఉన్న క్రెడిబిలిటీని దెబ్బతీయడానికి తాడేపల్లి ప్యాలెస్ అనకొండలను వదులుతోందని ఆరోపించారు. తిరుమలలో ఆదిశేషుడు ఉన్నారని.. వారి ముందు ఈ అనకొండలు ఏమీ చేయలేవని భాను ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతేడాది జనవరి 11న పరకామణిలో విధులు నిర్వర్తిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెంచలయ్య 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను అపహరించేందుకు యత్నించినప్పుడు తితిదే విజిలెన్స్, సెక్యూరిటీ అప్రమత్తంగా వ్యవహరించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు చెప్పింది. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను కూడా కోర్టుకు సమర్పించినట్లు తెలిపింది. ఈ ఘటనను వక్రీకరించి పరకామణిలో భారీ స్థాయిలో బంగారం దొంగతనం జరిగినట్లు, రూ.కోట్ల విలువైన బంగారం మాయమైనట్లు ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని ప్రకటనలో పేర్కొంది.

# దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడి..

### -భారతీయుడికి గాయాలు

**న్యూఢిల్లీ మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.**
గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా దుబాయ్‌పై వరుసగా దాడులు చేస్తోంది. తాజాగా దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనలో ఒక భారతీయుడు సహా మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ విషయంపై దుబాయ్ అధికారులు ప్రకటన చేశారు. దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఇరాన్ జరిపిన మిస్సైల్ దాడిలో ఒక భారతీయుడు, ఒక బంగ్లాదేశీ, ఇద్దరు ఘనా పౌరులు గాయపడ్డట్లు అధికారులు వెల్లడించారు. వారికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఒకపక్క ఇరాన్ దాడులు జరుగుతున్నప్పటికీ దుబాయ్ ఇంటర్నేషనల్



ఎయిర్‌పోర్ట్ నుంచి విమాన సర్వీసులు కొనసాగుతున్నాయని తెలిపారు.మరోవైపు ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా క్షేమంగానే ఉన్నాడని ఆ దేశం ప్రకటించినప్పటికీ ఇజ్రాయెల్ దీన్ని నమ్మడం లేదు. అతడు స్వల్పంగా గాయపడి ఉంటాడని భావిస్తోంది. తమ దేశం కాల్పుల విరమణ కోరుకోవడం లేదని, తమపై దాడులు చేసిన వారు పర్యవసానాలు ఎదుర్కోవాల్సిందే అని ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఇరాన్ జరుపుతున్న మిస్సైల్ దాడుల్ని తమ డిఫెన్స్ రక్షణ వ్యవస్థ అడ్డుకుంటోందని యూఏఈ అధికారులు అంటున్నారు. బుధవారం పలు ఇరాన్ మిస్సైల్స్‌ను అడ్డుకున్నట్లు వెల్లడించారు. ఇజ్రాయెల్ జరుపుతున్న మిస్సైల్ దాడుల్ని తాము అడ్డుకుంటున్నట్లు ఇరాన్ తెలిపింది. ఇజ్రాయెల్ ప్రయోగించిన అధునాతన హెర్మెస్ 900 మిస్సైల్స్, హెరాన్ టీపీ మిస్సైల్స్‌ను ఇరాన్ డిఫెన్స్ సిస్టమ్ గగనతలంలోనే అడ్డుకున్నట్లు అక్కడి మీడియా తెలిపింది.తాజా పరిస్థితుల నేపథ్యంలో హోర్ముజ్ జలసంధి అలాగే మూసి ఉంటే ప్రపంచ సంక్షోభం తప్పదని ఐక్యరాజ్యసమితి హెచ్చరిస్తోంది. చమురు సరఫరా లేకపోవడం వల్ల ఆహార పదార్థాల ధరలు, జీవన వ్యయం పెరుగుతుందని అభిప్రాయపడింది. ఈ యుద్ధంలో ఇరాన్ పౌరులు 1,300 మందికిపైగా మరణించినట్లు ఆ దేశం

## బహ్రెయిన్ నుంచి భారత్‌కు 60 మంది భారతీయులు

**హైదరాబాద్, న్యూఢిల్లీ మార్చి 11 డ్రీమ్ టైమ్స్**
పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో బహ్రెయిన్ చిక్కుకుపోయిన 60 మందిని భారత పౌరులను ప్రభుత్వం స్వదేశానికి క్షేమంగా తీసుకువచ్చింది. యుద్ధం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన భారత పౌరులను బహ్రెయిన్ తెలుగు అసోసియేషన్, గల్ఫ్ ఎయిర్ అక్కున చేర్చుకున్నాయి.ఫిబ్రవరి 28నుంచి స్థానిక తెలుగు కుటుంబాలు, చర్చిలు 60 మందికి



అల్పాహారం, భోజనం, వసతి కల్పించాయి. అంతేకాదు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులను నిర్వహించాయి. భారత పౌరుల పరిస్థితిని మీడియా ద్వారా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం దౌత్య సమన్వయం ద్వారా వారికి సౌదీ అరేబియా నుంచి ట్రాన్సిట్ వీసాల జారీకి కృషి చేసింది. అనంతరం దమ్మామ్ నుంచి కొచ్చికి ప్రత్యేక విమానం ద్వారా సురక్షితంగా వారు ఇండియాకు చేరుకున్నారు.

# పంట పొలాలపై పొగ.. ఇబ్బందుల్లో రైతులు

- నిరంతర పొగతో రైతులు, ప్రజల ఇక్కట్లు
-పంట దిగుబడి పై ప్రభావం చూపుతోందని ఆందోళనలో రైతులు
-అనారోగ్యం బారిన పడకుండా చూడాలని ప్రజలు



**నంద్యాల ప్రతినిధి, మార్చి 11 (డ్రీమ్ టైమ్స్)** ఫ్యాక్టరీలు, సీడ్ కంపెనీల నుంచి వెలువడే పొగ, నీరు కాలుష్యమై రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కంపెనీల నుంచి నిరంతరం వెలువడే పొగ, బూడిద కాలుష్యమై పరిచార ప్రాంతాల్లోని పంట పొలాలు, ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పంట దిగుబడి తగ్గుతోందని రైతులు, గాలి పీల్చడం వల్ల ప్రజలు అలర్జీ, శ్వాసకోశ వ్యాధులు వ్యాపిస్తున్నాయంటూ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల పట్టణ శివారులోని ఓ సీడ్ ఫ్యాక్టరీ చిమ్నీల నుంచి వచ్చే దట్టమైన పొగ, బూడిద పంట పొలాలపై పడుతుందని, ఫలితంగా పంట దిగుబడి తగ్గి నష్టపోయే ప్రమాదం ఉందని రైతుల ఆవేదన చెందుతున్నారు. ఒకవైపు నేషనల్ హైవే కావడంతో నిరంతరం వాహన రాకపోకలు నిరంతరం సాగిస్తుంటాయి. అయితే ఫ్యాక్టరీ నుంచి వచ్చే పొగ వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీమల నుంచి వచ్చే పొగ వాహనాలతో పాటు పరిసర ప్రాంత గ్రామాలపై కూడా ప్రభావం చూపుతోంది. ప్రధానంగా ఫ్యాక్టరీ సమీపంలోని చాబోలు ,సాంబవరం, మసీదుపురం , ఐలూరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆరోపిస్తున్నారు. గాలి కలుషితం కావడంతో వృద్ధులు, చిన్నారులు శ్వాసకోశ వ్యాధులు, కల్లమంటలు, అలర్జీ వంటి సమస్యలు వస్తున్నాయని, సంబంధిత కాలుష్య నివారణ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తుతుందని వాపోతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా వచ్చే పొగతో ఇళ్లలో ఉండలేకపోతున్నామని, ఇంటి ఎదుట ఆరబెట్టిన బట్టలు, గిన్నెలు సైతం పొగతో పేరుకు పోతుందని, సమస్యపై పలుమార్లు నిరసనలు వ్యక్తం చేసిన ఫలితం లేదని వాపోయారు. ఫ్యాక్టరీ అధినేత ఓ పార్టీ ప్రజా ప్రతినిధి కావడం వల్లే అధికారులు స్పందించడం లేదని విమర్శలు వస్తున్నాయి. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. కనీసం పొగరు నియంత్రించే ఆధునిక యంత్రాలను ఏర్పాటు చేస్తే సమస్య ఉండదని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. దీనికి తోడు సమీపంలోని వెంచర్లు, పొలాలకు కూడా పొగ వస్తుండడంతో గిరాకి రావడం లేదని, పొగతో పంట దిగుబడులు తగ్గి నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రైతులు, ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# నకిలీ మొక్కజొన్న విత్తనాల వల్ల నష్టపోయిన రైతులనుఆదుకోండి.





**రుద్రవరం.( మార్చి 11 (డ్రీమ్ టైమ్స్)** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన పోలబోయిన శ్రీనివాసులు మరియు వారి కుమారుడు పోలబోయిన వెంకటకృష్ణ అనే రైతులు మైకో కంపెనీ కి చెందిన 4 0 6 5 నెంబర్ గల మొక్కజొన్న పంట 5 ఎకరాల్లో సాగు చేసి, దిగుబడి రాక, వంద రోజులకే పచ్చదనం కోల్పోయి ,పంట ఎండిపోయే నష్టపోయిన పొలాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు మరియు సంఘం జిల్లా మండల సహాయ కార్యదర్శి పి. నరేష్ రైతుతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు రుద్రవరం మండల వ్యవసాయ అధికారిని ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మీడియాతో మాట్లాడుతూ తేదీ 17.11.2025 న రైతు పోలబోయిన శ్రీనివాసులు నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ చక్ర ట్రేడర్స్ అనే షాపు లో మైకో కంపెనీకి చెందిన ఎం ఆర్ ఎం 4065 రకంనకు చెందిన నాలుగు కేజీల ప్యాకెట్ 1800 రూపాయలు చొప్పున 10 ప్యాకెట్లు 18000 రూపాయలకుకొనుగోలు చేశారని, ఈ సందర్భంగా షాపు వాళ్ళు 130 రోజులకు ఎకరాకు 40 కింటాల వరకు దిగుబడి వస్తుందని షాప్ యజమానులు చెప్పగా నమ్మి కొనుగోలు చేసి ఐదు ఎకరాల్లో విత్తనం నాటారు ఒక్కొక్క ఎకరానికి 30000 చొప్పున ఒక లక్ష 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. నేటికి విత్తనం నాటి 114 రోజులు అయిందని, వంద రోజులకే పొలం మొత్తం పచ్చదనం కోల్పోయి, తక్కువ సైజులో అక్కడక్కడ కొన్ని మాత్రమే ఖండేలువచ్చాయని, వాటికి కూడా పూర్తిగా గింజలు లేవని, ఎకరాకు రెండు లేక మూడు క్వింటాలు కూడా దిగుబడి వచ్చేలా పంట లేదన్నారు. మైకో కంపెనీకి చెందిన మొక్కజొన్న నాటిన పొలంపక్కనే,అదే రైతు అడవంటా కంపెనీ సాగు చేస్తే మంచి దిగుబడి వచ్చేలా పచ్చదనంతో పైరు ఉన్నదని, మైక్రో పంట మాత్రం ఎండిపోతుందని, విత్తనాల లోపం వల్లనే రైతు నష్టపోతున్నారు అని అన్నారు. కావున ప్రభుత్వం వారు, మండల వ్యవసాయ అధికారులు జోక్యం చేసుకోని మొక్కజొన్న సాగు చేసిన రైతునుఆదుకోవాలని, ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారంగా రైతుకు కంపెనీ ద్వారా ఇప్పించాలని, నకిలీ విత్తనాలు షాపుల్లో విక్రయించకుండా పటిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వాలు సకాలంలో అందించకపోవడం వలనే, ప్రైవేటు వ్యాపారస్తులు ఇష్టానుసారం రైతులనుదోచుకుంటున్నారని, అందుకే ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసే బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాలు నకిలీ కల్తీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోకపోవడం,అవసరమైన సబ్సిడీ ఎరువులు సకాలంలోఇవ్వకపోవడం, ప్రకటించిన మద్దతు ధరలు అమలు చేయకపోవడం మూలంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని అన్నారు.కావున ప్రభుత్వాలు సకాలంలో స్పందించి రైతాంగం నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని నకిలీ విత్తనాల బెడద నుండి రైతాంగాన్ని కాపాడాలని వారు కోరారు.

# 16 న విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

-రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు
-ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల

**అమరావతి మార్చి 11 (డ్రీమ్ టైమ్స్)** పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేసింది.ముస్లిం మైనారిటీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఏ-కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా , మనోరంజకంగా నిర్వహించాలని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు.



**రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ.75 లక్షలు**

విజయవాడ ఏ- కన్వెన్షన్ సెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇఫ్తార్ కోసం ప్రభుత్వం విడుదల చేసిన రూ. 1.50 కోట్లు మొత్తంలో రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ నిర్వహణ కు పోను,మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఇఫ్తార్ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ప్రజలందరిలో మత సామరస్యం, సోదరభావం, ఐక్యతాభావం పెంపొంది, తద్వారా సమాజ పురోగతి మరింత ముందుకు సాగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# విజ్ఞాన వారోత్సవాలు

వైజ్ఞానిక ప్రదర్శనలతో అలరించిన తనకల్లు విద్యార్థులు.




**తనకల్లు మార్చి 11 డ్రీమ్ టైమ్స్ న్యూస్.** భారతీయ కీర్తి కెరటం నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ "రామన్ ఎఫెక్ట్" కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ విజ్ఞాన వారోత్సవాలు శ్రీ సత్యసాయి జిల్లాలోని కొత్తచెరువు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి వివిధ రకాల పోటీలు, కార్యక్రమాలు నిర్వహించగా, ఈ కార్యక్రమాల్లో తనకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు భాస్కర్, జునైద్ ఆధ్వర్యంలో విజ్ఞాన వారోత్సవాల్లో తనకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ఇందులో భాగంగా నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనం పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి గెలుపొందారు.గెలుపొందిన 7 వ తరగతి విద్యార్థినులైన తనూజ, సాదియాకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## రైల్వేకోడూరులో పోలీస్ కార్యాలయంలో కమిటీ పెద్దల సమావేశం నిర్వహించిన డి.ఎస్.పి శ్రీనివాసరావు.



**రైల్వేకోడూరు మార్చి 11 డ్రీమ్స్ టైమ్స్** : రైల్వే కోడూరు పట్టణంలోని స్థానిక పోలీస్ కార్యాలయంలో బుధవారం రేణిగుంట డి.ఎస్.పి, వై శ్రీనివాసరావు గంగమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలనుపోలీస్ స్టేషన్లో బుధవారం బలిజ పల్లి గంగమ్మ తల్లి ఆలయం కమిటీ సభ్యులను,మరియు ముస్లిం సోదరులతో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైల్వే కోడూరు పట్టణంలో రెండు రోజుల పాటు జరగనున్న బలిజపల్లి గంగమ్మ తల్లి పొంగుబాలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇరువురు పరస్పరం సహకరించాలని డీఎస్పీ రైల్వే కోడూరు మత పెద్దలను కోరారు. పండుగల సమయంలో శాంతి భద్రతలను కాపాడుతూ పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు .ప్రజలు పరస్పర సౌహార్దంతో పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర్, ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,ముస్లిం మత పెద్దలు,బలిజపల్లి గంగమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులుమణి, ముస్లిం మత పెద్దలు పటాన్ మౌలా, తెలుగుదేశం పార్టీ నాయకులు పోకల మణితదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు వడ్డీమాఫీని సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసి దేవి




**ఆత్మకూర్, మార్చి 11 (డ్రీమ్ టైమ్స్)** ఎస్సీ కార్పొరేషన్ నుంచిస్వయం ఉపాధి పథకాల ద్వారా లబ్ధి పొందిన వారికి అసలు చెల్లిస్తే వడ్డీ రుణమాఫీ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం చేస్తుందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె తులసీదేవి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సయ్యద్ ఉమర్ ఆధ్వర్యంలో రుణం పొందిన లబ్ధిదారులకు వడ్డీ మాఫీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసి దేవి మాట్లాడుతూ 2015- 16 నుంచి 2018- 19 వరకు 1037 మందికి వివిధ పథకాల ద్వారా వ్యక్తిగత రుణాలు భూమి కొనుగోలు ఇన్నోవా వాహనాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీరికి అసలు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ సదవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని రుణ విముక్తులు కావాలని కోరారు. ఏప్రిల్ 30 నాటికి అసలు చెల్లించిన లబ్ధిదారులకు వడ్డీ మాఫీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. రాలకు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై కలెక్టర్ హైమావతి పరిశీలన




**హుస్నాబాద్, మార్చి 11 (డ్రీమ్ టైమ్స్)**
కోహెడ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తంగళ్లపల్లి గ్రామ శివారులో 23 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను పరిశీలించి, నిర్మాణ ప్రాంతాన్ని మొత్తం సందర్శించారు. రాష్ట్రంలోనే వేగంగా పురోగతి సాధిస్తున్న ఈ విద్యాసంస్థ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులు తరచూ పనులను పర్యవేక్షించాలని సూచించారు.తరువాత శనిగరం గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ శుద్ధి ప్రక్రియను పరిశీలించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు శుద్ధమైన తాగునీటి సరఫరా అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ పేర్కొన్నారు. వేసవికాలంలో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.గ్రామాల్లో నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలు తలెత్తితే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి అధికారులతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# రామవరం గ్రామంలో సౌర విద్యుత్ వెలుగులు



**హుస్నాబాద్, మార్చి 11 (డ్రీమ్ టైమ్స్)**
అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామాన్ని సోలార్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన సందర్భంగా గ్రామ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం మాట్లాడుతూ, మన గ్రామంలోని ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇది ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడే ప్రాజెక్టు అవుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి పెద్ద ప్రవీణ్, రైతు ఆత్మ డివిజన్ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ బుర్ర ప్రభాకర్, ఉప సర్పంచ్ లింగాల కనకయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్, ఎండి బషుర్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలంలో గ్యాస్ కొరత



**పాలకుర్తి, మార్చి 11 (డ్రీమ్ టైమ్స్)**
పాలకుర్తి మండలంలో గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా ఏర్పడింది. కేశోరాం గ్యాస్ ఏజెన్సీకి వారం రోజులుగా సిలిండర్ లోడు రాక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఇళ్లలో గ్యాస్ అయిపోయిన వారు కట్టెల పొయ్యిలు, ఎలక్ట్రిక్ హీటర్లను ఆశ్రయించగా, కమర్షియల్ వినియోగదారులు వ్యాపారాలకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు సిలిండర్లు ఎప్పటికి వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు.కేశోరాం ఏజెన్సీ పరిధిలో దాదాపు ఆరువేల మంది వినియోగదారులు ఉన్నారని, గ్యాస్ కొరతను దృష్టిలో పెట్టుకుని గ్యాస్‌ను పొదుపుగా వాడుకోవాలని సంస్థలు సూచించాయి.

# ఎమ్మెల్యే సౌజన్యంతో గ్రామా అభివృద్ధి

**-రూ 50 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణానికి పూజ**
**ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**
**-నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్**



**పత్తికొండ మార్చి 11 (డ్రీమ్ టైమ్స్)**
ఎమ్మెల్యే కె.ఈ.శ్యాంకుమార్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి చెందుతుందని నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ అన్నారు.బుధవారం పత్తికొండ మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో ఎమ్మెల్యే కెఈ.శ్యామ్ కుమార్,టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ ల సౌజన్యతో గ్రామంలో పలు కాలనీలలో సిసి రోడ్లు నిర్మాణం పనులకు నలకదొడ్డి గ్రామ అధ్యక్షుడు బతిన రాజశేఖర్ పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడక పట్నాలకు పల్లెలే పట్టుకొమ్మలు అనే నినాదంతో ముందుకు వెళుతూ గ్రామాలలో ఎక్కడ కూడా సిసి రోడ్లు లేని గ్రామాలుగా కనపడకూడదని సంకల్పంతో ముందుకు వెళ్తున్న తరుణంలో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అదే తరుణంలో నియోజకవర్గ అభివృద్ధిని చేపడుతున్నారని కొనియాడారు.అలాగే నలకదొడ్డి, అటికెలగుండు,గ్రామాలు కూడా రోజు రోజుకు ప్రభుత్వ సంక్షేమ పథకంలో అభివృద్ధి బాటలో పయనిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కురాకుల రామాంజనేయులు, దశరథ,రామలింగప్ప, బత్తిని మల్లికార్జున ,దేశాయి శ్రీనివాసులు, ఎర్రిస్వామి, హరిజన సురేంద్ర,నర్సప్ప, దేవేంద్ర,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# కృషి విజ్ఞాన కేంద్రం బనవాసిలో హోలగుండ రైతుల ఎక్స్‌పోజర్ విజిట్






**ఎమ్మిగనూరు మార్చి 11 (డ్రీమ్ టైమ్స్)**
హోలగుండ మండలానికి చెందిన వాటర్ కమిటీ రైతులు కృషి విజ్ఞాన కేంద్రం బనవాసిని సందర్శించారు. మైరాడా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎక్స్‌పోజర్ విజిట్‌లో మొత్తం 45 మంది రైతులు పాల్గొన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు మరియు సహజ వనరుల సమర్ధ వినియోగంపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రాల ప్రధాన బాధ్యతలు గురించి వివరించారు. రైతులకు కొత్త వ్యవసాయ సాంకేతికతలను పరిచయం చేయడం, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, క్షేత్ర స్థాయిలో సాంకేతికతల పరీక్షలు, ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించడం, రైతులకు సలహాలు అందించడం వంటి అంశాలు కేవీకే ప్రధాన విధులు అని తెలిపారు.అలాగే వర్షాధార ప్రాంతాల్లో సహజ వనరుల సంరక్షణ, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించడం, పంటల ఉత్పాదకతను మెరుగుపరచడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకోవచ్చని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు రైతులకు కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శన యూనిట్లు గురించి వివరించారు. ముఖ్యంగా వర్మీ కంపోస్ట్ యూనిట్, తేనెటీగల పెంపకం యూనిట్, పంటల ప్రదర్శన ప్లాట్లు, పుట్టగొడుగుల ఉత్పత్తి యూనిట్, సమగ్ర వ్యవసాయ విధానం వంటి విభాగాలను రైతులకు చూపించి వాటి ప్రయోజనాలను వివరించారు.రైతులు కృషి విజ్ఞాన కేంద్రంలోని వివిధ యూనిట్లను ప్రత్యక్షంగా సందర్శించి ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మట్టినాణ్యత పరిరక్షణ, సమగ్ర పంట సంరక్షణ మరియు సహజ వనరుల నిర్వహణ పద్ధతుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి మరియు కె వి కే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత



**మంచిర్యాల,మార్చి 11 (డ్రీమ్ టైమ్స్)**
మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.జైపూర్ మండలం ఇందారం గ్రామంలో గ్రామైఖ్య సంఘాల భవనాలకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, 30 లక్షల రూపాయల వ్యయంతో మూడు గ్రామైఖ్య సంఘాల భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 3.50 కోట్లతో 35 భవనాలు నిర్మించనున్నట్లు చెప్పారు.స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, కోళ్ల పెంపకం వంటి వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం, బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. జైపూర్ మండలానికి 753 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, అర్హులైన వారికి వచ్చే విడతలో అందజేస్తామని చెప్పారు.15 ఏళ్ల బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఉచితంగా అందించి భవిష్యత్తులో క్యాన్సర్ నివారణకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. జైపూర్‌లో 1250 మెగావాట్ల పవర్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, భూములు కోల్పోయిన వారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.ప్రజా సంక్షేమంలో భాగంగా గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల పెంపు, విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘాల మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

# బిజినెస్

## మళ్లీ నష్టాల బాటలోకి.. సెన్సెక్స్ 500 పాయింట్లు డౌన్..




భారీ నష్టాల నుంచి కోలుకుని మంగళవారం లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు బుధవారం మళ్లీ నష్టాల బాట పట్టాయి. మంగళవారం విదేశీ మదుపర్లు రూ.4,673 కోట్లు విలువైన షేర్లను అమ్మేయడం నెగిటివ్‌గా మారింది. అలాగే మంగళవారం లాభాల నేపథ్యంలో మదుపర్లు అమ్మకాలకు మొగ్గుచూపడం, ఇరాన్ యుద్ధం కొనసాగుతూ ఉండడం నెగిటివ్‌గా మారాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి గత సెషన్ ముగింపు (78,205)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. మళ్లీ 78 వేల దిగువకు పడిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:15 గంటల సమయంలో సెన్సెక్స్ 502 పాయింట్ల నష్టంతో 77,745 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 136 పాయింట్ల నష్టంతో 24,125 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ మాత్రం లాభాల్లో కదలాడుతోంది సెన్సెక్స్, నిఫ్టీలో బ్లూ స్టార్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, నాల్కో, సోనా బీఎల్‌డబ్ల్యూ, సెయిల్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి (ఒష్ఘుతీవ ఝతీనెవ్ అవషం). కోల్గేట్, కేఈఐ ఇండస్ట్రీస్, పాలీక్యాబ్, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎమ్‌సీ, మారికో మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 419 పాయింట్ల నష్టంతో ఉంది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 65 పాయింట్ల లాభంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 91.93గా ఉంది.

## మళ్లీ అదే జోరు.. భగ్గుమంటున్న బంగారం, వెండి.. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంతంటే?

బంగారం ధరలు మళ్లీ భగ్గుమంటున్నాయి. ఈ మార్చిలో భారీగా పతనమైన బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఒక్క నిన్న ఒక్క రోజే రూ. 700 లకుపైగా పెరిగింది. అలాగే వెండి కూడా భారీగానే పెరిగింది. ఏకంగా రూ. 10వేలపైనే ఎగబాకింది. ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ కావడంతో చాలామంది బంగారం కొనేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. బంగారం, వెండి తప్పనిసరిగ్గా అవసరమై ఉంటుంది. బంగారం, వెండి పెరగడం వల్ల సామాన్యులకు తీవ్ర ఇబ్బందిగా మారిపోతుంది. అంతర్జాతీయంగా యుద్ధం సంక్షోభ సమయంలో బంగారం ధరల్లో హెచ్చుతగ్గుదల ఉంటాయి. బంగారం ధరలు తగ్గడం లేదా పెరగడం జరుగుతుంది. మరి మార్చి 11వ తేదీన తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..



దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు:

**హైదరాబాద్ :**
24 క్యారెట్ల 10 గ్రాముల ధర- 1,62,390
22 క్యారెట్ల 10 గ్రాముల ధర -1,48,860

**విజయవాడ:**
24 క్యారెట్ల 10 గ్రాముల ధర- 1,62,390
22 క్యారెట్ల 10 గ్రాముల ధర -1,48,860

**ఢిల్లీ:**
24 క్యారెట్ల 10 గ్రాముల ధర- 1,62,540
22 క్యారెట్ల 10 గ్రాముల ధర - 1,49,010

**ముంబై:**
24 క్యారెట్ల 10 గ్రాముల ధర- 1,62,390
22 క్యారెట్ల 10 గ్రాముల ధర - 1,48,860

**చెన్నై:**
24 క్యారెట్ల 10 గ్రాముల ధర- 1,64,190
22 క్యారెట్ల 10 గ్రాముల ధర - 1,50,510

**బెంగళూరు:**
24 క్యారెట్ల 10 గ్రాముల ధర- 1,62,390
22 క్యారెట్ల 10 గ్రాముల ధర -1,48,860

ఇక వెండి విషయానికొస్తే హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.3 లక్షలు ఉండగా, ఇతర నగరాల్లో 2,90,100 వద్ద ట్రేడవుతోంది.

## ఎల్ఐసికి రూ.70,000 కోట్ల భారీ నష్టం!

**న్యూఢిల్లీ**
అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై సాగిస్తోన్న మారణకాండ భారత స్టాక్ మార్కెట్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ ప్రభావం దిగ్గజ బీమా సంస్థ ఎల్ఐసికి గొడ్డలిపెట్టులా మారింది. ఆ సంస్థ పెట్టుబడులు వేల కోట్లలో ఆవిరైపోతున్నాయి. కేవలం పది రోజుల్లోనే ఎల్ఐసి తన స్టాక్ పోర్ట్‌ఫోలియోలో రూ.70,105 కోట్ల సంపదను కోల్పోయింది. ఫిబ్రవరి 27న రూ.14.88 లక్షల కోట్లుగా ఉన్న ఉన్న ఎల్ఐసి పెట్టుబడుల విలువ.. మార్చి 9 నాటికి 4.7 శాతం




తగ్గి రూ.14.17 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగానికి చెందిన ఎస్‌బిఐ, ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల షేర్లు పతనం కావడంతో ఎల్ఐసికి సుమారు రూ.15,293 కోట్ల నష్టం వాటిల్లింది. అదే విధంగా ప్రముఖ నిర్మాణ సంస్థ లార్సెన్ అండ్ టర్బో షేర్ల పతనం వల్ల మరో రూ.7,609 కోట్ల సంపద ఆవిరయ్యింది.

## ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ ప్రకటన

### బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ సత్తా

**న్యూఢిల్లీ**
టీ20 ప్రపంచ కప్ 2026ను టీమిండియా ఘనంగా ముగించింది. వరుసగా రెండోసారి కప్‌ను ముద్దాడిన జట్టుగా చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ జాబితాను ప్రకటించింది. ఇందులో భారత బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ సత్తా చాటారు. అభిషేక్ శర్మ తన స్థానాన్ని పదిలపర్చుకుని అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. కాగా టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శనలు చేసిన ఇషాన్ కిషన్ రెండోస్థానానికి దూసుకొచ్చాడు. టీ20 ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మ ఆరంభంలో ఫామ్ లేమితో తీవ్ర ఇబ్బందులు పడ్డాడు. అతడి ప్రదర్శనతో టీ20 ర్యాంకింగ్స్‌లో అతడి స్థానాన్ని కోల్పోవచ్చనే చర్చ కూడా జరిగింది. ఎట్టకేలకు ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి అదరగొట్టాడు. దీంతో అతడి స్థానంలో పదిలం




అయింది. 875 పాయింట్లతో అభిషేక్ శర్మ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు గత రెండేళ్లు జట్టులోనే లేని ఇషాన్ కిషన్.. దేశవాళీలో సత్తా చాటి తుది జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. అద్భుత ప్రదర్శనలతో ఔరా అనిపించాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 871 పాయింట్లతో రెండోస్థానంలోకి దూసుకొచ్చాడు. 742 పాయింట్లతో తిలక్ వర్మ ఏడో స్థానంలో ఉండగా.. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(722) తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు అగ్రస్థానంలో ఉన్న టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తన స్థానాన్ని కోల్పోయాడు. పొట్టి ప్రపంచ కప్ టోర్నీలో వికెట్లు తీసినప్పటికీ ధారాళంగా పరుగులు సమర్పించుకున్న సంగతి తెలిసిందే. దీంతో అఎ÷-గానిస్తాన్ బౌలర్ రషీద్ ఖాన్ 753 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. కాగా వరుణ్ చక్రవర్తి 740 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయాడు. స్టార్ పేసర్ బుమ్రా 702 పాయింట్లతో ఆరో స్థానానికి ఎగబాకాడు. ఐసీసీ ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్ జాబితాలో తొలి స్థానంలో సికందర్ రజా(328), రెండో స్థానంలో హార్దిక్ పాండ్య(299), మూడో స్థానంలో సయామ్ ఆయూబ్(275) ఉన్నారు. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్(201) తొమ్మిదో స్థానానికి ఎగబాకాడు.

## టీమిండియాకు రూ. 24.25 కోట్లు ప్రైజ్ మనీ

### న్యూజిలాండ్‌కు రూ.13.08 కోట్లు

**ముంబై,**
టీ20 ప్రపంచ కప్ 2026 విజేతగా టీమిండియా నిలిచిన సంగతి తెలిసిందే. వరుసగా రెండోసారి, ఓవరాల్‌గా మూడో సారి పొట్టి ప్రపంచ కప్‌ను సగర్వంగా ముద్దాడి చరిత్ర సృష్టించింది. దీంతో భారత జట్టుకు బీసీసీఐ రూ.131కోట్ల భారీ నజరానాను ప్రకటించింది. ఐసీసీ కూడా టోర్నీ ప్రైజ్‌మనీ రూ.103 కోట్లకు సంబంధించిన పంపిణీ వివరాలను వెల్లడించింది. విజేతగా నిలిచిన టీమిండియాకు రూ.24.25 కోట్లు దక్కాయి.

ప్రైజ్ మనీ పంపిణీ ఇలా..
భారత్ (ఛాంపియన్): రూ. 24.25 కోట్లు
న్యూజిలాండ్ (రన్నరప్): రూ.13.08 కోట్లు
సౌతాఫ్రికా (సెమీ ఫైలిస్ట్): రూ.9.24 కోట్లు




ఇంగ్లండ్ (సెమ్గీ ÷నైలిస్ట్): రూ.8.96 కోట్లు
సూపర్ 8లో నిష్క్రమించిన జట్లకు.. వెస్టిండీస్: రూ.4.95 కోట్లు
పాకిస్థాన్: రూ.4.80 కోట్లు
జింబాబ్వే: రూ.4.52 కోట్లు
శ్రీలంక: రూ.4.37 కోట్లు
లీగ్ స్టేజ్ జట్లకు..
అఫ్గానిస్తాన్, ఆస్ట్రేలియా, యూఎస్ఏ: తలో రూ.2.85 కోట్లు
స్కాట్లాండ్: రూ.2.56 కోట్లు,ఐర్లాండ్: రూ.2.50 కోట్లు,ఇటలీ, నెదర్లాండ్స్, యూఏఈ, నేపాల్: తలో రూ.2.35 కోట్లు,కెనడా, నమీబియా, ఒమన్: తలో రూ.2.06 కోట్లు అందనున్నాయి.

# స్పోర్ట్స్

## ధోనీ ఈ సీజన్ అంతా ఆడుతాడు

### సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథ్ ప్రకటన




**చెన్నై**
ఐపీఎల్ 2026 సందడి మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఇప్పటికే స్టార్ ప్లేయర్లంతా సన్నద్ధ మవుతున్నారు. అయితే ఐపీఎల్ అనగానే అభిమానుల్లో మెదిలేది ఒక్కటే ప్రశ్న.. క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీ బరిలోకి దిగుతాడా? లేదా? చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోనీపైనే ఈసారి కూడా అందరి దృష్టి ఉంది. ఈ నేపథ్యంలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథ్ ఓ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సీజన్‌లో ధోనీ ఆడనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. 'ఎంఎస్ ధోనీ ఈ సీజన్‌లోనూ ఆడతాడు. అన్ని మ్యాచుల్లోనూ బరిలోకి దిగుతాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వినియోగిస్తారా? అంటే దాని గురించి నేనేం మాట్లాడలేను. అది క్రికెట్‌కు సంబంధించిన నిర్ణయం. స్టాఫ్ ఈ నిర్ణయం తీసుకుంటారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ తీసుకునేది కాదు. బ్యాటర్‌గా ఆడతాడా? వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గానా? ఇంపాక్ట్ ప్లేయర్‌గానా? అనేది వారు డిసైడ్ చేస్తారు' అని స్పష్టం చేశారు. 'టీమిండియా వరుసగా రెండు టీ20 ప్రపంచ కప్‌లను నెగ్గడం సంతోషంగా ఉంది. అందులో సీఎస్కే ప్లేయర్లు సంజు శాంసన్, శివమ్ దూబే అద్భుతంగా ఆడారు. వారి స్ఫూర్తితో ఐపీఎల్‌లో సీఎస్కే ఆటగాళ్లు ఉత్తమ ప్రదర్శన చేస్తారని భావిస్తున్నా. ఇక మా మ్యాచులన్నింటినీ చెన్నై వేదికగా ఆడతాం. తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో.. ఆటగాళ్ల ప్రయాణానికి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం. పూర్తి స్థాయి షెడ్యూల్ కోసం మేమూ వేచి చూస్తున్నాం' అని తెలిపారు.




# జగపతి బాబు 'వదలా' గ్లింప్స్ విడుదల..

## ఆకట్టుకుంటున్న సస్పెన్స్ థ్రిల్లర్!

జగపతి బాబు, లయ, హృతిక ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'వదలా' (ఝుఃస్త్రఝుశ్రీఝు). వైవిధ్యమైన కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రానికి ఆకెళ్ల వి. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. సీనియర్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్‌తో పాటు కిశోర్ నాయుడు కలిసి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా.. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే తాజాగా చిత్ర బృందం ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను విడుదల చేయగా ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.ఈ గ్లింప్స్ ఆధారంగా పరిశీలిస్తే.. ఇది ఒక వ్యక్తి జీవితం మరియు అతని చుట్టూ అల్లుకున్న రహస్యాల నేపథ్యంలో సాగే గ్రిప్పింగ్ డ్రామా అని స్పష్టమవుతోంది. ముఖ్యంగా జగపతి బాబు నటన, ఆయన పాత్ర తీరుతెన్నులు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. చాలా కాలం తర్వాత లయ ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో కనిపించబోతుండటం విశేషం. గ్లింప్స్‌లోని విజువల్స్ మరియు నేపథ్య సంగీతం సినిమాలోని తీవ్రతను, ఉత్కంఠను తెలియజేస్తున్నాయి. ఒక విభిన్నమైన పాయింట్‌తో, ఎమోషనల్ అండ్ సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం రూపొందినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుపుకుంటున్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు.



# క్యూట్ చిట్టి కాస్తా హాట్ బాంబ్‌గా..



'జాతి రత్నాలు' సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ అయిపోయిన చిట్టి గుర్తుంది కదా..! అప్పట్లో తన ఇన్నోసెన్స్‌తో ఆకట్టుకున్న ఫరియా అబ్దుల్లా.. ఇప్పుడు నెక్స్ట్ లెవల్ గ్లామర్ షోతో కుర్రాళ్ల మతులు చెడగొడుతోంది. నిన్న మొన్నటి వరకు పద్ధతిగా కనిపించిన ఈ ఆరడుగుల సుందరి.. ఇప్పుడు సడెన్‌గా గేర్ మార్చింది. సోషల్ మీడియాను షేక్ చేస్తున్న ఆమె తాజా ఫోటోషూట్ చూస్తుంటే మతులు చెడిపోవడం కాదు.. మాస్‌గా చెప్పాలంటే జనాలు ఫ్యూజులు ఎగిరిపోతున్నాయి. అసలు ఆ రేంజ్ ఎక్స్‌పోజింగ్ చూసి నెటిజన్లకే కాదు.. ఇండస్ట్రీ వర్గాలకు సైతం మైండ్ బ్లాక్ అవుతోంది. ఫరియా ఇలా సడెన్‌గా రూట్ మార్చడానికి బలమైన కారణమే కనిపిస్తోంది. టాలెంట్ ఎంత ఉన్నా అవకాశాలు రానపుడు ఈ చిట్టి అంతకంటే ఏం చేస్తుంది పాపం..? అచ్చమైన తెలుగమ్మాయి కావడం కూడా ఫరియాకు కలిసి రావడం లేదేమో మరి..?ఎందుకంటే టాలీవుడ్‌లో మన దగ్గర తెలుగమ్మాయిలు స్టార్స్ అయిన సందర్భాలు చాలా తక్కువే. నార్త్ నుంచి వచ్చిన భామలకే మనోళ్లు రెడ్ కార్పెట్ పరుస్తుంటారు. ఫరియా కూడా తన కెరీర్ మొదలైనప్పటి నుంచి చిన్న హీరోలతో అవకాశాలు అందుకుంటుంది కానీ.. బ్రేక్ ఇచ్చి కెరీర్ మార్చేసే అవకాశం మాత్రం ఇప్పటి వరకు రాలేదు. అసలు ఫరియా చేసిన సినిమాలు ఎన్ని..? అని లెక్కలేస్తే.. 2021లో 'జాతిరత్నాలు'తో సూపర్ హిట్ కొట్టాక ఆమెకు ఆ రేంజ్ సక్సెస్ రాలేదు. ఆ తర్వాత 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', 'బంగార్రాజు', 'కల్కి 2898 ఎడి' లాంటి సినిమాల్లో చిన్న చిన్న క్యామియోలు, స్పెషల్ సాంగ్స్ చేసింది. ఇక ఫుల్ లెంగ్త్ హీరోయిన్‌గా 'లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్', 'రావణాసుర', 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమాలు ఆడలేదు. 'మత్తు వదలరా 2'.. ఆడినా ఆమెకు వర్కవుట్ అవ్వలేదు.



# రవితేజ సినిమాలో కీలకంగా.. తమన్నా

ఓ అరడజను హిందీ సినిమాల్లో ప్రస్తుతం భాగమై ఉన్నది ముంబయ్ సోయగం తమన్నా భాటియా. వీటిలో కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమాలు కొన్నుంటే, ప్రత్యేక గీతాల్లో నర్తిస్తున్న సినిమాలు కొన్నున్నాయి. 'పురుషన్' అనే ఓ తమిళ సినిమాలో కూడా ఈ అందాలభామ నటిస్తున్నది. తెలుగులో నటించిన 'దటీజ్ మహాలక్ష్మి' సినిమా విడుదల కావాల్సివుంది. ఇదిలావుంటే.. తాజాగా టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న ఓ ప్రస్టేజియస్ సినిమాలో కీ రోల్ పోషించేందుకు తమన్నా ఇటీవలే సైన్ చేసిందట.ఆ సినిమా మరేదోకాదు, రవితేజ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఇరుముడి'. ఇప్పటివరకూ వచ్చిన రవితేజ సినిమాలకు భిన్నంగా, భావోద్వేగాలతో కూడిన ఓ వినూత్న కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా, కథలోని కీలకమైన ఓ పాత్రకు తమన్నాను దర్శకుడు శివ నిర్వాణ ఎంపిక చేశారట. త్వరలోనే తమన్నా ఈ సినిమా సెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది.ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం విదితమే.

# అబ్బో.. ఏం అందంరా బాబు..

## బ్లాక్ డ్రెస్‌లో స్టన్నింగ్ స్టిల్స్!

అందాల చిన్నది, మెగా బ్యూటీ, నిహారిక కొణిదెల గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఈ చిన్నది తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచుకుంది.మెగా డాటర్‌గా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, ఢీ జోడీ డ్యాన్స్ షోలో యాంకరింగ్ చేసి, అందరినీ ఆకట్టుకుంది. తర్వాత ఒక మనసు సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ మూవీ మాత్రం అంతగా ఆకట్టుకోలేదు. దీంతో సినిమాలకు గుడ్ బై చెప్పింది.ప్రస్తుతం ఈ బ్యూటీ నిర్మాతగా మారి పలు సినిమాలు తెరకెక్కిస్తూ సక్సెస్ అవుతుంది. కమిటి కుర్రవాళ్లు మూవీతో మొదటి సక్సెస్ అందుకుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది , ఎప్పటికప్పుడు తన గ్లామర్, లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేస్తూ, అభిమానులను ఆకట్టుకుంటుంది.తాజాగా ఈ చిన్నది బ్లాక్ డ్రెస్‌లో ఉన్న స్టన్నింగ్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# జునైద్ ఖాన్‌తో సాయిపల్లవి జోడీ

## ఏక్ దిన్ ట్రైలర్ విడుదల




బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ మరియు సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి జంటగా నటించిన క్రేజీ చిత్రం 'ఏక్ దిన్'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందంవిడుదల చేసింది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. హీరోయిన్ కేవలం ఒకే ఒక రోజు హీరోతో ప్రేమలో గడపాలనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం ద్వారా సాయి పల్లవి హిందీ తెరకు పరిచయం కాబోతోంది. రామ్ సంపత్ సంగీతం, అరిజిత్ సింగ్ గాత్రం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.

Printer. Publisher and owned by Dr k Soumya, and printed it kalanjali offset printers, shop no.23, sowjanya complex, N.K road , Srinivas Nagar, nandyal-518501 shop no 7, Sai revenue complex, mro office complex, nandyal town -518501 nandyal district (AP) editor: Dr k Sowmya. Email: editor@dream Times.in, editor@dream Times.co.in, cell:8500066609,RNI NO:APTEL 2021/81831